# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 12 జనవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8




## సొంతూళ్లకు పయనమవుతున్న

# నగరవాసులు

### టోల్‌ప్లాజా బారులుతీరుతున్న వాహనాలు

**హైదరాబాద్, జనవరి 11 (నినాదం న్యూస్):** సంక్రాంతి పండుగ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు నగరవాసులు పయనమవుతున్నారు. దీంతో ప్రధాన రహదారులైన విజయవాడ, గుంటూరు వైపు వెళ్లే రహదారులు వాహనాలకు కిక్కిరిసిపోయాయి. హైదరాబాద్ - విజయవాడ రహదారిపై ట్రాఫిక్‌ను పోలీసులు నియంత్రిస్తున్నారు. ఈ మార్గంలో ఉన్న పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. ఫాస్ట్ ట్యాగ్ స్కానింగ్ ఆలస్యంగా అవుతుండటంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. 12 టోల్ బూత్‌ల ద్వారా ఆంధ్రప్రదేశ్ వైపునకు వాహనాలను పంపిస్తున్నారు. అయితే హైదరాబాద్ నుంచి విజయవాడ వైపునకు ప్రతి సెకన్‌కు 4 వాహనాలు వెళ్తున్నాయి. అంటే పంతంగి టోల్ ప్లాజా వద్ద గంటకు 900 వాహనాల్ ఏపీకి వెళ్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇక హైవేపై ఎలాంటి ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. వాహనాలను ఒక క్రమపద్ధతిలో ముందుకు పోనిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే ట్రాఫిక్‌ను క్లియర్ చేసే విధంగా అక్కడక్కడ భారీ క్రేన్లను అందుబాటులో ఉంచారు.



## వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం..

# అక్రమాలకు నిలయం

### రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్లు

### స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో కలకలం

**వైరా, జనవరి 11 (నినాదం న్యూస్):** వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయం అక్రమాలకు నిలయంగా మారింది. రాత్రి సమయంలో జరిగిన రిజిస్ట్రేషన్లు స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలో కలకాలం సృష్టిస్తున్నాయి.ఈ కార్యాలయంలో ఒకరోజులోనే రాత్రి నుంచి అర్ధరాత్రి వరకు. లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) ఆమోదం పొందని స్థిరాస్తి ప్లాట్లకు 99 రిజిస్ట్రేషన్లు చేశారు. ఖమ్మం నగరపాలక సంస్థకు సరిహద్దుగా ఉండే వైరా పురపాలక సంఘంతో పాటు కొణిజర్ల మండలం పరిధిలో స్థిరాస్తి వెంచర్లు ఉన్నాయి. వీటిలో కొన్ని ఎల్ఆర్ఎస్ పథకానికి దరఖాస్తు చేసినవి ఉండగా అనుమతులు ఇంకారాలేదు. అయినప్పటికీ క్రమబద్ధీకరణ అనుమతులు లేని ప్లాట్లకు సబ్ రిజిస్ట్రార్ ఏకంగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేయడం ప్రభుత్వ ఆదాయానికి గండి పడే విధంగా రిజిస్ట్రేషన్లు చేయడం చర్చనీయాంశమైంది. ఖమ్మం వైరా ప్రధాన రహదారిలో స్థిరాస్తి వ్యాపారానికి మంచి డిమాండ్ ఉంది. కొణిజర్ల మండలంలో తనికెళ్ల అమ్మపాలెం తదితర ప్రాంతాలలోనూ వెంచర్లు వెలిశాయి.వైరా కొణిజర్ల మండలాల్లో కొన్ని వెంచర్లు సరైన నిబంధనలు పాటించడం లేదన్న ఆరోపణలున్నాయి. నిబంధనలు ఉల్లంఘించి లావాదేవీలు అనుమతి లేని లేఅవుట్లలోని స్థలాల రిజిస్ట్రేషన్లు చేయకుండా మిగతా2లో

## సమాచారాన్ని తొక్కిపెట్టాలనుకోవడం

# దారుణం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, జనవరి 11 (నినాదం న్యూస్):** సుంకిశాల ఘటనపై విజిలెన్స్ నివేదికను సమాచార హక్కు చట్టం కింద ఇవ్వకుండా తొక్కిపెట్టడం దారుణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఒక నిర్మాణ సంస్థ చేసిన ఘోర తప్పిదాన్ని.. దేశ రక్షణ కు సంబంధించిన సమాచార హక్కు సెక్షన్లతో ముడిపెట్టి దాచడం మరింత విడ్డూరమని కేటీఆర్ ధ్వజమెత్తారు. మేఘా సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలనే కమిటీ రిపోర్ట్‌ను ప్రభుత్వం రహస్యంగా ఉంచడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్ మేఘా కృష్ణారెడ్డికి మధ్య కుదిరిన చీకటి ఒప్పందమే అని కేటీఆర్ పేర్కొన్నారు. సుంకిశాలలో మేఘా సంస్థ నిర్లక్ష్యం వల్ల రిటైనింగ్‌వాల్ కూలి రూ. 80 కోట్ల ప్రజాధనానికి మిగతా2లో

### జనవరి 26 నుంచైనా కొత్త రేషన్‌కార్డులు

# ఇస్తారా.. ఇవ్వరా..

### అయోమయంలో లబ్ధిదారులు




వివరాలు 2లో

### బీఆర్ఎస్ మహా రైతు ధర్నా

# వాయిదా





## సమాచారాన్ని తొక్కిపెట్టాలనుకోవడం దారుణం

(మొదటిపేజీ తరువాయి..)

నష్టం వాటిల్లింది. హైదరాబాద్‌లో పెరుగుతున్న తాగునీటి అవసరాలు తీర్చే సంకల్పానికి గండిపడింది. నిర్మాణ లోపం బయట పడుతుందనే భయంతోనే కమిటీ నివేదికను బహిర్గతం చేయడానికి కాంగ్రెస్ సర్కారు జంకుతోంది. సమాచారాన్ని దాచడం అంటే జరిగిన తప్పును ఒప్పుకున్నట్టే కదా అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేఘా సంస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ అని దుమ్మెత్తిపోసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్లేటు ఫిరాయించారు. తన జేబు సంస్థగా మార్చుకుని ఢిల్లీ పెద్దల ధనదాహాన్ని తీర్చేందుకు పావుగా వాడుకుంటున్నారు. బ్లాక్‌లిస్టులో పెట్టాల్సిన మేఘా సంస్థకు, మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కంపెనీకి రూ.4,350 కోట్ల కొండగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును (%ుబఱఴ జూతీశీ ుబశీ%) కేక్ కోసినట్టు చెరిసగం పంచిపెట్టి భారీ కుంభకోణానికి తెరతీశారు. ఇప్పటికైనా సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను మానుకోవాలని, సుంకిశాల ఘటనపై ప్రభుత్వం చేపట్టిన విచారణ నివేదికను బహిర్గతం చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ మహా రైతు ధర్నా వాయిదా




**నల్లగొండ, జనవరి 11 (నినాదం న్యూస్):** నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించబోయే బీఆర్ఎస్ మహా రైతు ధర్నా వాయిదా పడింది. సంక్రాంతి పండుగ ప్రయాణాలు, విజయవాడ - హైదరాబాద్ హైవేపై ట్రాఫిక్ రద్దీతో పాటు తదితర కారణాలతో పండుగ తర్వాత మహాధర్నా నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలతోపాటు రైతు రుణమాఫీ, రైతుభరోసా మోసాలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. ఇప్పటికే రైతు భరోసా కుదింపుపై ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రైతులు కొద్దిరోజులుగా ఆగ్రహంతో రోడ్లపైకి వస్తున్నారు. రైతుల ఆందోళన, ఆవేదనకు మద్దతుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ రంగంలోకి దిగుతున్నారు. ఎన్నికల ముందు రైతు డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలన్నీ తూ.చ. తప్పకుండా అమలు చేయాలన్న డిమాండ్‌తో ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు మహాధర్నాకు పిలుపునిచ్చారు. ఈ రైతు మహాధర్నాకు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని పార్టీ ప్రకటించింది. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో మహాధర్నాకు ఏర్పాట్లు జరుగుతున్నప్పటికీ.. సంక్రాంతి పండుగ రద్దీ, ఇతర కారణాల వల్ల వాయిదా వేశారు.

## వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం..

# అక్రమాలకు నిలయం

(మొదటిపేజీ తరువాయి..)

ప్రభుత్వం పలు నిబంధనలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అనుమతి లేకుండా ఉన్న లేఅవుట్ల క్రమబద్ధీకరణ కూడా పూర్తిచేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల దరఖాస్తులు పరిశీలనలో ఉండగా ఇప్పటివరకు 4.50 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేశారు. పట్టణ ప్రణాళికకు అనుగుణంగా ఉన్నాయి. డీటీసీపీ రెరా తదితరఅనుమతులు పొందిన స్థిరాస్తులకు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. అయితే వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులు మాత్రం నిబంధనలు తోసిపుచ్చి. ఎల్ఆర్ఎస్ లేని వాటికి గుట్టుగా రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారంపై రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



అర్ధరాత్రి జరిగిన రిజిస్ట్రేషన్లు నిబంధనల ఉల్లంఘనపై శాఖ ఉన్నతాధికారులను ఆరా తీసిన అనంతరం వైరా సబ్రిజిస్ట్రార్ కు ఫోన్ చేసి తీవ్రంగా మండిపడినట్లు స్థానికులు తెలిపారు. మరోవైపు మంత్రి. శాఖలో ప్రక్షాళన ప్రారంభించి ఇప్పటికే దిగువ స్థాయి నుంచి పైస్థాయి అధికారుల వరకు బదిలీలు పూర్తి చేశారు. ఎక్కువ కాలం ఒకేచోట పనిచేసినవారిని బదిలీ చేశారు. ఆధునిక సాంకేతికతతో పారదర్శక సేవలు అందించేందుకు ఇటీవల చర్యలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఇలా జరగడంపై రెవిన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులపై అసహనం, ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రాత్రి పూట జరిగిన రిజిస్ట్రేషన్లపై స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. ఎల్ ఆర్ఆ ఎస్ అనుమతులు లేకుండా ఏ విధంగా రిజిస్ట్రేషన్లు చేశారు. ఎలా నిబంధనలు ఉల్లంఘించారు. తదితర అంశాలపై విచారణ జరిపి నివేదిక అందించాలని డీఐజీ(డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్)ని శాఖ కార్యదర్శి, కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్ ఆదేశించారు.

## జనవరి 26 నుంచైనా కొత్త రేషన్‌కార్డులు

# ఇస్తారా.. ఇవ్వరా..

● **అయోమయంలో లబ్ధిదారులు**

**హైదరాబాద్, జనవరి 11 (నినాదం న్యూస్):** కొత్త రేషన్ కార్డుల కోసం రాష్ట్ర ప్రజల ఎదురుచూపులు తప్పడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీ విషయంలో ఇదుగో వచ్చే.. అదిగో వచ్చే అంటూ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రకటనలు చేయడంతో లబ్ధిదారులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. కానీ ఏడాదిగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రేషన్‌కార్డులు లబ్ధిదారులకు అందని ద్రాక్షలా మారాయని చెప్పవచ్చు. ప్రజా పాలన దరఖాస్తులు తీసుకొని ఏడాది గడిచింది. అయినా కొత్త రేషన్‌కార్డుల జారీ గురించి పట్టించుకున్న పాపాన పోవడం లేదు. దీంతో ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నిరాశే మిగులుతోంది. రాష్ట్రంలో 89.97 లక్షల తెల్లరేషన్‌కార్డులు, 2.81కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారు. కాంగ్రెస్ సర్కారు ప్రజాపాలన పేరుతో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించింది. కొత్తరేషన్‌కార్డుల కోసం 10 లక్షల దరఖాస్తులు, కార్డుల్లో మార్పుల కోసం 11.33 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ప్రజాపాలన దరఖాస్తులకు ముందు రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నవారు చాలామంది ఉన్నారు. చాలా ఏండ్లుగా కొత్త రేషన్ కార్డులు రాకపోవడంతో దరఖాస్తుదారుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈ క్రమంలోనే కొత్త రేషన్ కార్డుల జారీపై ముఖ్యమంత్రి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు




చాలా రోజులుగా ప్రకటనలు చేస్తూ వస్తున్నారు. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవల హుస్నాబాద్‌లో ప్రకటించారు. తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా ఇదే ప్రకటన చేశారు. దీంతో ఈసారైనా కొత్త రేషన్ కార్డులు ఇస్తారని ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. కానీ మంత్రి చెప్పిన సమయం సమీపిస్తున్నా కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన మార్గదర్శకాలు, సర్వేలు కానీ ఇప్పటి వరకు మొదలు కాలేదు. సర్కారు విధివిధానాలు, కొత్త రేషన్‌కార్డుల జారీపై స్పష్టమైన ప్రకటన జారీ చేయక పోవడంతో వీరంతా అయోమయానికి గురవుతున్నారు.

ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి అర్హతలు, విధివిధానాల రూపకల్పనకు ముగ్గురు మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టులోనే ఒక సబ్ కమిటీని కూడా నియమించారు. ఈ కమిటీలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చైర్మన్‌గా ఉండగా.. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ్యులుగా ఉన్నారు. విధివిధానాలు రూపొందిస్తామంటూ కమిటీ పలుసార్లు భేటీ కూడా అయ్యింది. కానీ ప్రభుత్వానికి ఇప్పటికీ నివేదిక ఇవ్వలేదు. ఈ కమిటీ నివేదిక ఇచ్చేదెప్పుడు..? కొత్త కార్డులు జారీ చేసేదెప్పుడు అని ప్రజల్లో ప్రశ్నలు వినిపిస్తున్నాయి. దీనికితోడు జనవరి 26నుంచి ఇస్తారని కొందరు, మార్చి తరువాతనే ఇస్తారని మరికొందరు మంత్రులు ప్రకటనలు ఇస్తుండడం, రేషన్‌కార్డుల జారీ ప్రక్రియకు కనీసం అంకురార్పణ చేయకపోవడంతో చాలామంది నిరాశకు గురవుతున్నారు. దీంతో రేషన్‌కార్డుల పంపిణీపై నీలినీడలు అలుముకుంటున్నాయి. కేవలం ప్రకటనలతో మభ్యపెడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# త్రికూటేశ్వర ఆలయానికి 200 సిమెంట్ బస్తాలు అందించిన మంత్రి పొన్నం



**భీమదేవరపల్లి జనవరి 11 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం లోగోల త్రికూటేశ్వర ఆలయా పునర్నిర్మాణానికి 200 సిమెంట్ బస్తాలు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. మంత్రి తన తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ జ్ఞాపకర్థం ఈ సిమెంట్ బస్తాలు పంపిణీ చేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా తోడ్పాటు నీ అందిస్తానని శాసనసభ ఎన్నికల ముందు పొన్నం ప్రభాకర్ ఆలయాన్ని దర్శించుకొని మాట ఇవ్వడం జరిగింది.ఇచ్చిన మాటను గుర్తు చేస్తూ నిర్మాణ దశలో గుడి కి సిమెంట్ బస్తాలు అవసరం కాగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్తరం, ముస్తాఫపూర్ మాజీ ఎంపీటీసీ బొక్కల స్రవంతి మంత్రి దృష్టికి తెలుసుకువెళ్ళగా వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ 200 ల సిమెంట్ బస్తాలను తన తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ జ్ఞాపకార్థం అందజేస్తానని తెలిపి సిమెంట్ బస్తాలను ఆలయానికి అందివ్వడం జరిగింది. సంక్షేమ పథకాలను అందిస్తూ,ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం పొన్నం ప్రభాకర్ గౌడ్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ జ్ఞాపకార్థం సిమెంట్ బస్తాలను అందజేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న పొన్నం ప్రభాకర్ కి గ్రామస్తులు,భక్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోలుగూరి రాజు , అదర్ రవి , చిదురాల స్వరూప ,మాజీ ఎంపీటీసీ బొక్కల స్రవంతి, జైపాల్ రెడ్డి,త్రికూటేశ్వర ఆలయ చైర్మన్ ఏనుగు సురేందర్ రెడ్డి,ఏనుగు కోటి , శంకర్ , లింగయ్య , యాకూబ్,చిదురాల సురేష్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ కాంగ్రెస్ నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక చేయాలి

**- సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశా నాయక్**




**మహేశ్వరం, జనవరి 11 (నినాదం న్యూస్) :** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి అయింది ఈ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇస్తామని ఇందిరమ్మ ఇల్లు ఎంపిక గ్రామాలలో గ్రామ కమిటీలే తుది నిర్ణయం అని చెప్పడంతో ఆ కమిటీ కాంగ్రెస్ పార్టీకి పరిమితం అయిందని అలా కాకుండా గ్రామాలలో గ్రామ సభ పెట్టి అర్హులు కలిగినటువంటి జాబితా ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సిపిఎం పార్టీ బల్మూరు మండల కమిటీ సమావేశం మండల కేంద్రంలో ఎండి లాల్ మమ్మద్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి దేశ నాయక్ హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేసే దాంట్లో పారదర్శకత ఉండాలని ఏ స్కీము అమలు చేసిన గ్రామసభ ద్వారానే ఎంపిక చేయాలని కోరారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి ఇంకా 40 శాతం మందికి రుణమాఫీ కానీ రైతులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారని వారందరికీ కూడా రుణమాఫీ వెంటనే రెండు లక్షలు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు లేనటువంటి నిరుపేదలందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని అట్లాగే రైతు భరోసా జూన్ నవంబర్లో వేయాల్సిన రెండు దెబ్బల రైతు భరోసా ఇప్పటివరకు వేయకపోవడంతో రైతులు ఆందోళన పరిస్థితిలో ఉన్నారని వెంటనే ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు ఇచ్చిన హామీ మేరకు 15వేల రూపాయలు వారి అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము ఇచ్చిన హామీని అమలు చేయకపోతే రాబోయే కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యచరణ రూపొందించే పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు ఈ సమావేశంలో మండల కార్యదర్శి శంకర్ నాయక్ మండల కమిటీ సభ్యులు బాబర్ ఆంజనేయులు బాలు కృష్ణయ్య లక్ష్మణ్ రాయుడు తదితరు ఉన్నారు.

# మైసిగండి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్



**మహేశ్వరం, జనవరి 11 (నినాదం న్యూస్) :** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామపంచాయతీలో ( ఎం పి ఎల్ 5) మైసిగండి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు, సంక్రాంతి సందర్భంగా గ్రామీణ యువత క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని అలాగే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా టోర్నమెంట్ నిర్వాహకులు విజయవంతంగా టోర్నమెంట్ను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోహార్ లాల్, హీరాసింగ్ నాయక్, మాజీ సర్పంచ్ రామావత్ తులసిరామ్ నాయక్, శేఖర్ గౌడ్, రాందాస్, రెడ్డి నాయక్, కేతావత్. తులసిరామ్ , కేతావత్ స్టాలిన్ కిషన్, రమావత్ .అమ్రు నాయక్ రామావత్. రాజా, రమేష్,.మల్లేష్, చిన్న, సాయి, కళ్యాణ్ క్రీడాకారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ మహా రైతు ధర్నా వాయిదా

**నల్లగొండ, జనవరి 11 (నినాదం న్యూస్) :** నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించబోయే బీఆర్ఎస్ మహా రైతు ధర్నా వాయిదా పడింది. సంక్రాంతి పండుగ ప్రయాణాలు, విజయవాడ – హైదరాబాద్ హైవేపై ట్రాఫిక్ రద్దీతో పాటు తదితర కారణాలతో పండుగ తర్వాత మహాధర్నా నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలతోపాటు రైతు రుణమాఫీ, రైతుభరోసా మోసాలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. ఇప్పటికే రైతు భరోసా కుదింపుపై ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రైతులు కొద్దిరోజులుగా ఆగ్రహంతో రోడ్లపైకి వస్తున్నారు. రైతుల ఆందోళన, ఆవేదనకు మద్దతుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ రంగంలోకి దిగుతున్నారు. ఎన్నికల ముందు రైతు డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలన్నీ తూ.చ. తప్పకుండా అమలు చేయాలన్న డిమాండ్‌తో ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు మహాధర్నాకు పిలుపునిచ్చారు. ఈ రైతు మహాధర్నాకు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని పార్టీ ప్రకటించింది. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో మహాధర్నాకు ఏర్పాట్లు జరుగుతున్నప్పటికీ.. సంక్రాంతి పండుగ రద్దీ, ఇతర కారణాల వల్ల వాయిదా వేశారు.

# ఘనంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కల్యాణం



**మల్లాపూర్, జనవరి 11 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం లో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొన్నారు. భక్తులు ,గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కళ్యాణం అనంతరం కుంకుమ పూజలు నిర్వహించగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు



**భీమదేవరపల్లి జనవరి 11 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజక వర్గంలోని భీమదేవరపల్లి మండలం ములుకనూర్ లోని హై స్కూల్ గ్రౌండ్ లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై టాస్ వేసి మొదటి మ్యాచ్ ను ప్రారంభించారు. వీరితోపాటు కొత్తకొండ దేవస్థానం చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్, ఊసకోయిల ప్రకాష్, గజ్జల రమేష్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా పెద్ది వెంకటనారాయణ గౌడ్ మాట్లాడుతూ. గ్రామాల్లోని యువతలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఆటలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. యువత విద్యతోపాటు క్రీడా రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ధనుర్మాసం సందర్భంగా కూడైరా పూజ

**అల్వాల్, జనవరి 11 (నినాదం న్యూస్) :** శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా స్వామివారికి కూడైరా పూజ, 108 గంగాలాలతో కూడిన నేతితో చేసిన పాయసాన్ని స్వామివారి కి సమర్పించారు. .భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రఘు పంతులు, వంశీ పంతులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రశ్నిస్తే జైలుకెళ్లాలా..

**- ప్రజాస్వామ్యంలో సీఎం రేవంత్ చర్యలు**

**సబబు కాదు : మాజీ మంత్రి దయాకర్‌రావు**

**జనగామ, జనవరి 11 (నినాదం న్యూస్) :** సీఎం రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఇది ప్రజాస్వామ్యంతో మంచి పద్ధతి కాదని మాజీ మంత్రి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల అక్రమ అరెస్టు చేసిన ఆర్జీ టీవీ యూట్యూబ్ జర్నలిస్ట్ రాజ్ కుమార్‌ను శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని సబ్ జైల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గం అయిన కొడంగల్‌లోని లగచర్లలో అమాయక గిరిజన రైతులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డిది మొదటి నుంచి కక్షసాధింపు ధోరణి అని విమర్శించారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతటి దుర్మార్గమైన పాలన చూడలేదని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని కొండాపురంకు చెందిన కాంగ్రెస్ గిరిజన నాయకుడు శ్రీనివాసు తన భార్య కాపురానికి రావడం లేదంటూ పీఎస్ ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయంలో శ్రీనివాస్‌ను కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు పీఎస్‌లో అక్రమంగా కొట్టించడంతో తాను ఒంటిపై పెట్రోల్ పోసుకున్నట్లు డెత్



స్టేట్మెంట్ ఇచ్చినా కూడా ఇంతవరకు దానిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. తొర్రూరుకు చెందిన ఓ గిరిజన యువకుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేసి ఇటీవల ప్రభుత్వ నుంచి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని సోషల్ మీడియాలో ప్రశ్నించినందుకు ఆ యువకుడిని రెండు రోజులపాటు పీఎస్ లో పెట్టి కొట్టించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నిరుపేద కుటుంబానికి చెందిన ఆర్జీ టీవీ యూట్యూబ్ జర్నలిస్టు రాజ్ కుమార్ కూడా కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల సమయంలో అనుకూలంగా పనిచేసిన వ్యక్తి. ప్రస్తుతం అతను ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా తన ఛానల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందున సీఎం రేవంత్ రెడ్డి కక్ష సాధింపు ధోరణిలో ఆ జర్నలిస్టుపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందన్నారు. రాజ్ కుమార్ పై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును విత్ డ్రా చేసుకొని వెంటనే అతడిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# సొంతూళ్లకు పయనమవుతున్న నగరవాసులు

**- టోల్ ప్లాజా బారులుతీరుతున్న వాహనాలు**

**హైదరాబాద్, జనవరి 11 (నినాదం న్యూస్) :** సంక్రాంతి పండుగ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు నగరవాసులు పయనమవుతున్నారు. దీంతో ప్రధాన రహదారులైన విజయవాడ, గుంటూరు వైపు వెళ్లే రహదారులు వాహనాలకు కిక్కిరిసిపోయాయి. హైదరాబాద్ – విజయవాడ రహదారిపై ట్రాఫిక్‌ను పోలీసులు నియంత్రిస్తున్నారు. ఈ మార్గంలో ఉన్న పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. ఫాస్ట్ ట్యాగ్ స్కానింగ్ ఆలస్యంగా అవుతుండటంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. 12 టోల్ బూత్‌ల ద్వారా ఆంధ్రప్రదేశ్ వైపునకు వాహనాలను పంపిస్తున్నారు. అయితే హైదరాబాద్ నుంచి విజయవాడ వైపునకు ప్రతి సెకన్‌కు 4 వాహనాలు వెళ్తున్నాయి. అంటే పంతంగి టోల్ ప్లాజా వద్ద గంటకు 900 వాహనాల్ ఏపీకి వెళ్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇక హైవేపై ఎలాంటి ట్రాఫిక్ జామ్ కాకుండా



పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. వాహనాలను ఒక క్రమపద్ధతిలో ముందుకు పోనిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే ట్రాఫిక్‌ను క్లియర్ చేసే విధంగా అక్కడక్కడ భారీ క్రేన్లను అందుబాటులో ఉంచారు.

# నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు

**- డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ**

**- అక్రమ వసూళ్లు, సిబ్బంది వద్ద చేతివాటంపై ఆరోపణలు**

**నల్లగొండ, జనవరి 11(నినాదం న్యూస్) :** అక్రమ వసూళ్లు, కిందిస్థాయి సిబ్బంది వద్ద చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలపై నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు పడింది. గంజి కవితను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కవిత స్థానంలో శ్రీనివాస్ రావుకు పోస్టింగ్ ఇచ్చారు. సమగ్ర విచారణ అనంతరం కవితపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అక్రమాలు, వసూళ్లకు పాల్పడుతున్నారని కవితపై ఆరోపణలు ఉన్నాయి. సొంత సిబ్బంది నుండి సైతం భారీగా వసూళ్లు చేసినట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గత 15 రోజులుగా కవిత అక్రమాలపై రాష్ట్ర నిఘా విభాగం దృష్టి పెట్టింది. రేషన్, గుట్కా మాఫీయా నుంచి అక్రమ వసూళు ్ల, కింది స్థాయి సిబ్బంది వద్ద కూడా చేతివాటం ప్రదర్శించినట్టు నిర్దారణ అయినట్లు సమాచారం. కవిత అక్రమాల్లో ఒక ఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక హెడ్ కానిస్టేబుల్ పాలుపంచుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కవిత షాడో టీమ్ పైనా విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. పోలీసు ఉన్నతాధికారుల విచారణలో విస్తుపోయే నిజాలు వెల్లడవుతున్నట్లు సమాచారం. నల్లగొండ జిల్లాకు 2017 సంవత్సరంలో డీఎస్పీ కేడర్ అధికారిగా పోస్టింగ్‌పై వచ్చిన గంజి కవిత ఏడేండ్లుగా ఇక్కడే విధులు నిర్వర్తిస్తూ పదోన్నతులు పొంది బదిలీపై వెళ్లకుండా తన పలుకుబడిని ఉపయోగించి తిష్ఠ వేశారు. ఈ క్రమంలో అనేక అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు ఇతర పోలీస్ అధికారులు అవినీతికి పాల్పడుతున్నట్లు మూడు నెలలకు ఒక అధికారిపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు రిపోర్ట్‌లు ఇస్తూ తాను నిజాయితీ గల అధికారిగా వారిని నమ్మించి మన్ననలు పొందుతున్నారని లేఖలో పేర్కొన్నారు. నల్లగొండ, సూర్యాపేట రెండు జిల్లాలకు ఉన్నతాధికారిగా ఉంటూ ప్రభుత్వం నుంచి పోలీస్ సిబ్బందికి వచ్చే అలవెన్స్‌లు, ఇతర గ్రాంట్లను వారికి ఇవ్వకుండా కాజేస్తున్నట్లు ఆరోపించారు. ఇంటెలిజెన్స్ శాఖ నుంచి జిల్లాకు ప్రతి నెలా రూ. 35 వేలు ఎస్ఆర్ రూపంలో రెండు జిల్లాలకు కలిసి రూ.70 వేలు కేటాయిస్తుండగా, గత ఐదు సంవత్సరాల నుంచి సిబ్బందికి ఇవ్వకుండా ఆ అధికారే తీసుకుంటున్నట్లు సమాచారం. నాలుగు సంవత్సరాల క్రితం సదరు ఆఫీసర్‌కు బిడ్డ పుట్టడంతో పుట్టిన రోజు సందర్భంగా ఏటా నాలుగు తులాల చొప్పున ఇప్పటివరకు పదహారు తులాల బంగారం రెండు జిల్లాల సిబ్బంది నుంచి వసూలు చేసినట్లు లేఖలో ఆరోపించారు.

# మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో శని త్రయోదశి పూజలు

**అల్వాల్, జనవరి 11 (నినాదం న్యూస్) :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని కాలాజిగూడ డైరీ ఫామ్ రోడ్ లో వెలసిన ప్రసిద్ధ మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో శని త్రయోదశి పురస్కరించుకొని శని త్రయోదశి రోజున నవగ్రహాల కు పూజలు చేయడం వలన దోషాలు తొలిగి సకల శుభాలు కలుగుతాయని ఏలినాటి శని దోషాలు తొలగి సకాలంలో అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తి చేయబడుతుందని ఆలయ వ్యవస్థాపకులు కార్య నిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శర్మ తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం భూమి అన్వేషణలో ఉన్నదని భక్తుల సహకారం తో అభివృద్ధి ఈ పాట పాడాలని భక్తులను కోరారు. ప్రత్యేక హోమాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక భక్తులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే ప్రభుత్వంపై తప్పుడు

# ఆరోపణలు మానుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షుడు మొలుగూరి సదయ్య...**



**జమ్మికుంట, జనవరి 11 (నినాదం న్యూస్) :** హుజూరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం కౌశిక్ రెడ్డి పైన దాదాపు 30 తప్పుడు కేసులు నమోదు చేశారని అసత్య ఆరోపణలు చేయడం జరిగిందని ఆయన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షుడు మొలుగూరి సదయ్య లు జమ్మికుంటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గతంలో పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉండగా ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ ను పేల్చేస్తానని అనగా ఆరోజు తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు.పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ శాసనసభ్యులుగా ఎన్నికల ప్రచారంలో నియమాలు ఉల్లంఘించినందుకు శాసనసభ్యులుగా గెలిచిన తర్వాత ఒక శాసనసభ్యులు మాట్లాడే విధంగా కాకుండా అన్ పార్లమెంటరి విధానాన్ని ప్రభుత్వాన్ని, ప్రభుత్వ యంత్రాంగాన్ని,రాష్ట్ర ముఖ్యమంత్రి పై తప్పుడు ఆరోపణలు చేసి అతడు చట్టాన్ని ఉల్లంఘించినందుకు మాత్రమే అతనిపైన ప్రవర్తన పైననే కేసులు నమోదు అయినవని తెలిపారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు మిమ్మల్ని గెలిపించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు పాటుపడాలని ఈ సందర్భంగా సలహా ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పైన తప్పుడు ఆరోపణలు చేసిన పాడికౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## సమాచారాన్ని తొక్కిపెట్టాలనుకోవడం

# దారుణం : కేటీఆర్



**హైదరాబాద్, జనవరి 11 (నినాదం న్యూస్) :** సుంకిశాల ఘటనపై విజిలెన్స్ నివేదికను సమాచార హక్కు చట్టం కింద ఇవ్వకుండా తొక్కిపెట్టడం దారుణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఒక నిర్మాణ సంస్థ చేసిన ఘోర తప్పిదాన్ని.. దేశ రక్షణకు సంబంధించిన సమాచార హక్కు సెక్షన్లతో ముడిపెట్టి దాచడం మరింత విడ్డూరమని కేటీఆర్ ధ్వజమెత్తారు. మేఘా సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలనే కమిటీ రిపోర్ట్‌ను ప్రభుత్వం రహస్యంగా ఉంచడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్ మేఘా కృష్ణారెడ్డికి మధ్య కుదిరిన చీకటి ఒప్పందమే అని కేటీఆర్ పేర్కొన్నారు. సుంకిశాలలో మేఘా సంస్థ నిర్లక్ష్యం వల్ల రిటైనింగ్‌వాల్ కూలి రూ. 80 కోట్ల ప్రజాధనానికి నష్టం వాటిల్లింది. హైదరాబాద్‌లో పెరుగుతున్న తాగునీటి అవసరాలు తీర్చే సంకల్పానికి గండిపడింది. నిర్మాణ లోపం బయట పడుతుందనే భయంతోనే కమిటీ నివేదికను బహిర్గతం చేయడానికి కాంగ్రెస్ సర్కారు జంకుతోంది. సమాచారాన్ని దాచడం అంటే జరిగిన తప్పును ఒప్పుకున్నట్టే కదా అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేఘా సంస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ అని దుమ్మెత్తిపోసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్లేటు ఫిరాయించారు. తన జేబు సంస్థగా మార్చుకుని ఢిల్లీ పెద్దల ధనదాహాన్ని తీర్చేందుకు పావుగా వాడుకుంటున్నారు. బ్లాక్‌లిస్టులో పెట్టాల్సిన మేఘా సంస్థకు, మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కంపెనీకి రూ.4,350 కోట్ల కొండగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును (%ుబఱు జూతీశీ~ుబశీ%) కేక్ కోసినట్టు చెరిసగం పంచిపెట్టి భారీ కుంభకోణానికి తెరతీశారు. ఇప్పటికైనా సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను మానుకోవాలని, సుంకిశాల ఘటనపై ప్రభుత్వం చేపట్టిన విచారణ నివేదికను బహిర్గతం చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

# సన్ వ్యాలీ హైస్కూల్‌లో సంక్రాంతి సంబురాలు





**భూపాలపల్లి, జనవరి 11 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పుల్లూరి రామయ్య పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సన్ వ్యాలీ హైస్కూల్ లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థిని, విద్యార్థులకు భోగి పళ్ళు పోసి రంగ వల్లులతో, హరిదాసులతో, భోగిమంటలతో, వివిధ రకాల నృత్య ప్రదర్శనలు చేస్తూ, గాలిపటాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మైనాల సురేష్ మాట్లాడుతూ తెలుగువారి ఆచార వ్యవహారాల సంపద సంక్రాంతి అని, ప్రతి రైతు పంట చేతికొచ్చిన క్రమంలో ఆనందోత్సవాల మధ్య జరుపుకునే పండుగ అని తెలిపారు. అనంతరం బొమ్మలకొలువు ఏర్పాటు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మీనం సతీష్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పలుకుబడి ఉంటే చాలు..నో.. టెన్షన్





**-సెట్ బ్యాక్ అవసరమే లేదు..... మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు..**

**-పెద్దపల్లి మున్సిపల్ తీరు..? ఏం జరిగినా పట్టించుకోరా..**

**-రోడ్డుపై పిల్లర్ వేసినా చూసీ చూడనట్లు వదిలేసిన వైనం**

**పెద్దపల్లి,జనవరి 11(నినాదం న్యూస్):** పెద్దపల్లి పట్టణంలో అక్రమ నిర్మాణాలు జరిగినా..కాలనీ వాసులు ఫిర్యాదు చేసినా.. ఏం జరిగినా పెద్దపల్లి కమిషనర్ మాత్రం పట్టిం చుకోవడం లేదని స్పష్టం అవుతోంది. మీకు చేతి నిండా డబ్బుందా.. పలుకుబడి హోదా ఉంటే చాలు..ఇక మీకు డోకా లేదు..మీరు అనుకున్న రీతిలో ఇష్ట మొచినట్లు కట్టుకోవచ్చు..రోడ్లను ఆక్రమించుకున్నా..సెట్ బ్యాక్ లేకున్నా మీ వైపు చూసే మున్సిపల్ అధికారులుండరు. పెద్దపల్లి పట్టణంలోని 11వ వార్డులో పలుకుబడి ఉన్న వ్యక్తీ రోడ్డును ఆనుకొని పిల్లర్ వేస్తున్నాడని,కాలనీ వాసులు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు.కానీ ఆ పని మాత్రం ఆ ఇంటి యజమానులు పలుకుబడితో పనులు ఆపలేదు.ఇలా పట్టణంలో కోకొల్లలు మున్సిపల్ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వదిలేయడం ఏమిటని ,ఫిర్యాదు చేసినా స్పందన రాకపోవడంతో ప్రజలకు ఏం చేయాలో,ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడంలేదు.పట్టణంలో సెట్ బ్యాక్ లేకున్నా ఎన్నో నిర్మాణాలు చేపడుతున్నారు.27 వ వార్డులో ఏకంగా డ్రైనేజీ మోరికి ఆనుకొని ఒక షెడ్డు నిర్మాణం జరుగుతుందని కాలనీ వాసులు ఫోన్లో సమాచారం ఇచ్చినా కూడా, మున్సిపల్ అధికారులు వచ్చి చూసి కూడా అపని ఆపలేదు కానీ..? చూసి చూడనట్లు వదిలేయడం వెనుక ఆంతర్యం ఏమిటని పట్టణంలో చర్చ జరుగుతోంది. పెద్దపల్లి పట్టణంలో మున్సిపల్ అధికారుల తీరు..!?

## పిచ్చి కుక్కల దాడిలో 10 మందికి గాయాలు



**నర్సంపేట, జనవరి 11(నినాదం న్యూస్):** నర్సంపేట మండలం ఇటుకాల పల్లి గ్రామంలో పిచ్చి కుక్కల దాడిలో 10 మంది చిన్న పిల్లలు, యువ కులకు గాయాలైన సంఘటన శనివారం జరిగింది. వివరారిలా ఉన్నాయి. గ్రామం లో గత వారం రోజులుగా వీదుల వెంబడి పిచ్చి కుక్కలు తిరుగుతున్న విషయం గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది కి ప్రజలు పిర్యాదు చేసినా పట్టించు కోలేదని ఆరోపించారు. ఈ రోజు పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల నర్సంపేట, మల్లంపల్లి ప్రధాన రహదారి తో పాటు గ్రామం లోని వీధులలో పిచ్చి కుక్కలు తిరుగుతూ పిల్లలు, యువకులపై దాడి చేసి కరిచాయి. ఇప్పటికైనా పంచాయతీ సిబ్బంది పిచ్చి కుక్కల బెడద నుండి తమను రక్షించాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన చేనేత కార్మికులు



**జమ్మికుంట, జనవరి 11 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని చేనేత సహకార సంఘంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి చేనేత కార్మికులు పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత కార్మికుల కోసం జీవో నెంబర్ మూడు ప్రకారం చేనేత అభయహస్తం పథకంలో భాగంగా చేనేత పొదుపు, చేనేత భద్రత, చేనేత భరోసాను ప్రారంభిస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సందర్భంగా చేనేత సంఘం నాయకులు మాట్లాడుతూ చేనేత కార్మికుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్లతో పాటు ఆ శాఖ అధికారిని శైలజ అయ్యర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పైపులైన్ పగిలి వృదాగా పోతున్న నీరు



**కోదాడ/అనంతగిరి, జనవరి 11(నినాదం న్యూస్):** తాగునీరు పైపు లైన్ పగిలిపోయి వృధాగా నీరు పోతుందని తక్షణమే మర మ్మతుల చేపట్టాలని పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న వా రు పెడచెవిన పెడుతున్నారని రంగయ్య గూడెం గ్రామస్తులు సీని యర్ కాంగ్రెస్ నాయకులు చిల్లా చలమయ్య పేర్కొన్నారు. శని వా రం ఆయన మాట్లాడుతూ...పాలవరం ఆవాస గ్రామమైన రంగ య్య గూడెం గ్రామ ప్రధాన రోడ్డు పక్కన త్రాగునీరు పైప్ లైన్ పగి లిపో యిందని, మిషన్ భగీరథ మంచినీరు వృధాగా పోతుంద ్నారు. ఆరు నెలలుగా లీకేజీలతో సరఫరా అయిన ప్రతిసారి కా లువలో నీ రు వృధాగా పోతుంది అని, దీంతో గ్రామస్తులకు నీళ్లు సరిపడా అందడం లేదన్నారు. మండల ఎంపీడీవో సుష్మ దృష్టికి తీసుకెళ్లిన సమస్యకు పరిష్కారం చూపడం లేదని వారు ఆరోపించారు. ఉన్నత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారి కోరారు.

## గుడుంబా స్థావరంపై పోలీసుల దాడులు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 11(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఈస్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని నజురుల్ నగర్ విలేజ్ నెంబర్ 5 గ్రామ శివారులో గుడుంబా తయారు చేస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు శనివారం గుడుంబా స్థావరంపై ఆకస్మిక దాడులు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ఈ దాడులలో తుంగమడుగు గ్రామానికి చెందిన మహేష్(30), విలేజ్ నెంబర్ -5 గ్రామ శివారులో గుడుంబా తయారు చేస్తూ పట్టుబడ్డాడు. 150 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశామని, అలాగే 5 లీటర్ల గుడుంబాను స్వాధీన పరుచుకుని మహేష్ పై తెలంగాణ ప్రొహిబీషన్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ వెల్లడించారు. ఈస్గాం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గుడుంబా తయారుచేసిన విక్రయించిన అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్సై మహేందర్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయాలి



**మహాముత్తారం, జనవరి 11(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం ఉమ్మడి గ్రామపంచాయతీలో ఉన్న దొబ్బల పహాడ్, దౌతుపల్లి లను కొత్త గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు గిరిజన సంఘం నాయకుడు రూబీన్ నాయక్ వినతి పత్రం అందజేశారు. అన్ని అర్హతలున్న తమ తండాలను కలిపి తక్షణమే గ్రామపంచాయతీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. కొత్త గ్రామపంచాయతీలో ఏర్పాటుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు రూబీన్ నాయక్ తెలిపారు.

## అసాంఘిక శక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలి



**వెంకటాపురం (నూగూరు), జనవరి 11, (నినాదం న్యూస్) :** మండల పరిధిలోని పెం కవాగు గ్రామంలో శని వారం ఉదయం పోలీ సులు కార్డన్ సెర్చ్ తనిఖీల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ పాల్గొన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామస్థులు అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తులకి ఆశ్రయం కల్పించవద్దు అని అనుమానితులు ఎవరైనా గ్రామంలో సంచారిస్తే వెంటనే స్థానిక పోలీస్ లకి సమాచారం అందించాలని సూచించారు గ్రామీణ యువత చదువులతో పాటు క్రీడలలో రాణించాలని ఆకాంక్షిచారు అనంతరం క్రీడాకారులకి వాలీబాల్ కిట్లను అందజేశారు ఈకార్యక్రమంలో సిఐ బండారి కుమార్,సబ్ ఇన్స్పెక్టర్ కొప్పుల తిరుపతిరావు, సిఆర్ పి ఎఫ్ డీఎస్ స్పీ సతీష్, అలుబాక సిఆర్ పి ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ఒక్క అవకాశం ఇవ్వండి...!



**వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్) :** ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే టీచర్ల యొక్క సమస్యలపై గళ మెత్తుతానని కూడా మాజీ చైర్మన్, నల్గొండ,వరంగల్, ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా హనుమకొండలోని అశోక కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల ప్రతినిధిగా,ఉద్యమకారుడిగా,అధ్యాపకుడిగా పని చేస్తున్నటువంటి తనకు ఉపాధ్యాయుల సమస్యల పట్ల అవగాహన ఉందన్నారు.ఆ సమస్యలను పరిష్కరించడానికి వరంగల్, నల్గొండ,ఖమ్మం టీచర్ల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు.ఏ పార్టీలతో సంబంధం లేకుండా ఇండిపెండెంట్ గానే బరిలో నిలుస్తానని, ప్రభుత్వ, ప్రైవేటు అధ్యాపకులు, ఉపాధ్యాయులు భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ప్రతి ఒక్కరికి అనేక సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యల పట్ల పూర్తి అవగాహనతో ఉన్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,అధ్యాపకులు, వివిధ బి సి సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పండగకు ఊరెళ్తున్నారా జాగ్రత్త

**- సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలి**

**- ఎస్సై సతీష్ గౌడ్**



**డోర్నకల్ /మరిపెడ జనవరి 11(నినాదం న్యూస్):**
మరిపెడ మండల ప్రజ లకు ఎస్సై సతీష్ గౌడ్ సంక్రాంతి పండుగ సందర్భంగా దోపిడీలపై అవగాహన కలిగించడా నికి ఆటోలో మైక్ సెట్ ను ఏర్పాటు చేసి ప్రజలకి జాగ్రత్తలు తెలియజేస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా ఆటో వెనుక ఫ్లెక్సీ ని ఏర్పాటు చేసి.... పండగకు ఊరెళ్లేవారు జాగ్రత్త అని, ఇంట్లో లైట్ వేసి వెళ్లాలని,యాప్ ద్వారా తరచుగా సీసీటీవీ లను పరిశీలించాలని,తాళం వేసిన సంగతి తెలియ కుండా కర్టెన్ అడ్డుగా ఉంచుకోవాలి.పక్కింటి వారికి సమాచారం ఇవ్వాల ని, బంగారం,నగదు అధిక మొత్తంలో ఇంట్లో ఉంచకుండా చూసుకో వాల ని తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు... పండుగకు ఊరికి వెళ్లేవారు పోలీస్ స్టేషన్లో పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## చైనా మాంజా తగిలి ప్రభుత్వ ఉపాధ్యాయుడికి గాయాలు



**కోదాడ, జనవరి 11(నినాదం న్యూస్):**
చైనా మాంజా ఉపయోగంతో ప్రమాదం చోటుచేసుకుంది. పతంగి ఎగరేసేందుకు వాడిన నిషేధిత చైనా మాంజా ద్విచక్ర వాహ నంపై వెళుతున్న కోదాడ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడుమెడకు చుట్టుకోవ డంతో అతని మెడకు గాయమైంది. పట్టణం లోని బాలాజీ నగర్ ఫ్లైఓవర్ నుండి సర్వీస్ రోడ్డు ద్వారా కోదాడ పట్టణం లోనికి దిగే క్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

**నిషేధ ఆదేశాలు ఉన్న మార్కెట్లో చైనా మాంజా...?**

నిర్వహణ , నిషేధ ఆదేశాలున్నప్పటికీ, చైనా మాంజా ఇప్పటికీ మార్కెట్‌లో విరివిగా లభిస్తోంది. దాని ప్రమాదకరమైన ధారాలు అత్యంత పదునైనవి కావడం వల్ల ప్రయాణికులు, పక్షులు ,ఇతరులు గాయపడి ప్రాణాలు కోల్పోవడం తారసపడుతోంది. చైనా మాంజా తగిలి గతంలోనూ అనేక చోట్ల ప్రమాదాలు సంభవించాయి. పతంగి పోటీల్లో ఉత్సాహంతో పిల్లలు చైనా మాంజా కొనుగోలు చేసి పతంగులను ఎగరేస్తున్నారు. అయితే, దాని వినియోగం వల్ల తీవ్ర పరిణామాలు కలగవచ్చని వారు అవగాహనలో లేకపోవడం దురదృష్టకరం.పతంగుల మాంజా వల్ల పక్షుల మీద గాయా లు, మరణాలు మరీ ఎక్కువగా జరుగుతున్నాయి.

# కాశీ..హరిద్వార్ పుణ్యక్షేత్రాల స్థాయిలో కాళేశ్వరం అభివృద్ధి

**- పుష్కరాలకు అత్యాధునిక వసతులు కల్పించాలి**

**- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, గోదావరి సంగమ తీరంలోని పుష్కర ఘాట్లను కాశి, హరిద్వార్, ప్రయాగ పుణ్యక్షేత్రాల స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. మే 15 నుంచి 26 వరకు నిర్వహించనున్న సరస్వతి నది అంతర్వాహిని పుష్కరాల ఏర్పాట్ల పనులను సమీక్షించేందుకు శనివారం డా. బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన అధికారులనుద్దేశించి మాట్లాడారు. పర్వదినాల సందర్భంగా చేసే ఏర్పాట్లలా కాకుండా శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలన్నింటిని అత్యాధునిక వసతులతో కళాత్మకంగా రూపొందిచాలని ఆదేశించారు. సరస్వతి పుష్కరాలు దేశంలో మరెక్కడా జరగవని, కాళేశ్వరం సంగమ స్థలంలో మాత్రమే వందల ఏళ్లుగా నిర్వహిస్తున్నారని ఆయన వెల్లడించారు. పుష్కరాల ఏర్పాట్లు, స్నాన ఘట్టాల ఆధునీకరణ, పారిశుద్ధ్య పనుల కోసం కేటాయించిన రూ.25 కోట్ల నిధులను సద్వినియోగం చేసి కాళేశ్వరం ప్రతిష్ఠ నలుదిశలా వ్యాపించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. తెలంగాణా, ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్రల కూడలిలో గోదావరి, ప్రాణహిత నదులు, అంతర్వాహినిగా సరస్వతి ప్రవంతి కలిసే చోటు అత్యంత పవిత్రమైన సంగమమని ఆయన గుర్తు చేసారు. 'స్నాన ఘట్టాలను ఆధునికంగా నిర్మాణం చేయాలన్నారు. రోడ్ల పునర్మించడం, విస్తరించడం, మరమ్మతులు చేయాలని ఆదేశించారు. సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. పుష్కరాల నిర్వహణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీమును ఏర్పాటు చేయాలని సూచించారు. హెలికాప్టర్ జాయ్ రైడ్ల కోసం హెలిపాడ్లకు మరమ్మతులు చేసి మూడు హెలిప్యాడ్స్ సిద్ధం చేయాలని తెలిపారు. ఆలయ పర్యాటక ప్రదేశంగా కాళేశ్వరానికి చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి ఏడాది పొడవునా భక్తులు వచ్చేలా రాజీ పడకుండా మౌలిక వసతుల నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. మంచి పేరున్న కన్సల్టెంట్ సంస్థలను నియమించుకునే స్వేచ్ఛ మీకుందని దేవాదాయ, నీటి పారుదల, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, రెవిన్యూ, టూరిజం, ట్రాన్స్ కో, ఆర్టీసి అధికారులంతా సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లలో భాగస్వాములు కావాలని అన్నారు. కాళేశ్వరంలోని ఆర్టీసి బస్ స్టేషన్ ఉన్న ప్రదేశంలో అత్యాధునిక, ఆకర్షణీయమైన మోడల్ బస్ స్టేషన్ తయారు చేయాలని తెలిపారు. అత్యాధునిక వీధి దీపాలు, ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలని, వీటి ఏర్పాటు కోసం రూ.62 లక్షల నిధులు ఇప్పటికే విడుదలయ్యాయని తెలిపారు. కొత్త జనరేటర్ లను కూడా కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఫిబ్రవరి 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న కుంబాభిషేకం పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేపట్టాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ కమిషనర్ ఇ.శ్రీధర్, జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, ఎస్ ఈ దుర్గాప్రసాద్, టూరిజం ఎండీ ప్రకాశ్ రెడ్డి, ట్రాన్స్ కో ఎస్ ఈ మల్సూర్ నాయక్, ఆర్ డబ్ల్యు ఎస్ ఇఇ నిర్మల, డిపిఓ నారాయణరావు, ఇరిగేషన్ ఇఇ తిరుపతి, డిపిఆర్వో శీలం శ్రీనివాసరావు, కాళేశ్వరం ఇఓ మారుతి, భూపాలపల్లి ఆర్టీసీ డివిజనల్ మేనేజర్, డిఎం ఇందు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన దినోత్సవం



**నర్సంపేట, జనవరి 11(నినాదం న్యూస్):**
నర్సంపేట పట్టణం లోని పోలీస్ స్టేషన్ లోశనివారం "జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన దినోత్సవంజరిగింది.ఈసందర్బంగా "స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్" ఆధ్వర్యంలో "ఎఫ్.ఎం.ఎం. సోషల్ సర్వీస్ సొసైటీ" సహకారం తో సి.ఐ. రమణమూర్తి, ఎస్.ఐ. రవికుమార్ ల చేతుల మీదుగా మానవ అక్రమ రవాణా అవగాహన కు సంబందించిన "కరపత్రాలు, వాల్ పోస్టర్స్" ను ఆవిష్కరించి ప్రారంభించారు.అనంతరం పట్టణ సి.ఐ. రమణమూర్తి మాట్లాడుచు మానవ అక్రమ రవాణా అనేది ఘోరమైన నేరం అని,దీనిని అరికట్టుటకు సమాజం లోని ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతతో చేయి చేయి కలిపి కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.వ్యాపారంలో కొనేవారు, అమ్మేవారు, వస్తువులు ఉన్నట్లుగానే మానవ అక్రమ రవాణా లో మనుషులే వస్తువులుగా అమ్మకం చెంది మోసపోవడం చాలా దారుణమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. మానవ జాతి చరిత్ర లో మానవ అక్రమ రవాణా అతి పెద్ద మానవ హక్కుల ఉల్లంఘన అని తెలిపారు. మానవ అక్రమ రవాణా కు ముఖ్యంగా ఎక్కువ మహిళలు, ఆడపిల్లలే గురి అవుతున్నారని, అపరిచిత వ్యక్తుల ప్రవర్తన పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వారి ప్రవర్తన పట్ల ఏ మాత్రం అనుమానం కలిగినా వెంటనే పోలీస్-100 హెల్ప్ లైన్ కు, ఆడపిల్లలు అయితే చైల్డ్ హెల్ప్ లైన్-1098కు సమాచారం అందించి సహాయం తీసుకొని రక్షణ పొందాలని తెలిపారు.టౌన్ ఎస్.ఐ రవికుమార్ మాట్లాడుచు మానవ అక్రమ రవాణా పైన అవగాహన పెంచి ప్రతీ వ్యక్తి స్వేచ్ఛగా, గౌరవంగా జీవించడానికి, అందరికీ రక్షణ అందించేందుకు సమాజం లోని అందరం కృషి చేద్దామని తెలిపారు.అక్రమ రవాణా తో పాటు సైబర్ నేరల పైన కూడా అవగాహన కలిగి, సైబర్ నేరాలకు గురి అయితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి రక్షణ పొందవచ్చునితెలియజేశారు.మానవ అక్రమ రవాణాకు ఎవరైనా పాల్పడితే చట్ట ప్రకారం జీవిత కాల జైలు శిక్షకు అర్హులు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో కన్స్యూమర్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



**కోదాడ,జనవరి 11(నినాదం న్యూస్):**
స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను వడ్డేర సంఘం నియోజకవర్గ అధ్యక్షులు చింతల నాగేశ్వరరావు అధ్యక్షతన కోదాడ పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసే నివాళులు అర్పించారు. రేనాడు ప్రాంతంలో ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన ఉయ్యాల నరసింహారెడ్డి యొక్క సర్వసైనాధ్యక్షుడిగా 9000 మంది సైనానికి నాయకత్వం వహించనట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వంటిపులి గోపయ్య, చింతల లింగయ్య, వేముల వెంకయ్య వంటిపులి శ్రీను, బత్తుల ఉపేందర్, ఉప్పతల శ్రీనివాస్, ఓర్సు దుర్గారావు, బండ్ల దాసు ఉప్పతల కోటేశ్వర రావు, వేముల బాలయ్య , దేవరంగుల శ్రీను, చల్లా సూర్యం, వేముల రాము, వల్లెపు వీరయ్య, ఉప్పతల చిన్న లింగయ్య, గుంజి సైదులు, చింతల రమేష్, పందిబోటు దుర్గారావు, రమేశ్ మరియు వడ్డెర కులపెద్దలు పాల్గొన్నారు.

# కోదాడలో రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం






**కోదాడ, జనవరి 11 (నినాదం న్యూస్):** కోదాడలో రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు పట్టణంలోని స్థానిక తేజ పాఠశాల ఆవరణలో శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కాగా ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు హాజరై ప్రారంభించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు ఉంటుంది అన్నారు. కోదాడ ప్రాంతం నుంచి ఎంతమంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలో రాణిస్తున్నారని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో వారిని ప్రోత్సహిస్తే మంచి క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. మొట్టమొదటిసారిగా రాష్ట్రస్థాయి పోటీలను కోదాడలో పెట్టినందుకు జాతీయస్థాయి క్రీడాకారిని పోటీల నిర్వాహకులు పాలడుగు ఖ్యాతిని అభినందించారు. అనంతరం తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి మొదటిరోజు మొత్తం 120 మంది హాజరయ్యారని జూనియర్ సీనియర్ క్యాటగిరిలో బాయ్స్ గర్ల్స్ కు అదేవిధంగా యూత్ విభాగంలో బాయ్స్, గర్ల్స్ కు పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. సాయంత్రం వేళా కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి పాల్గొని మొదటిరోజు పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు,రాష్ట్ర నాయకులు మహబూబ్ జానీ, మేకల వెంకట్రావు,తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వెయిట్ లిఫ్టింగ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుల్లారావు, జానకి రామయ్య, హనుమంత రాజు, శివ, కృష్ణమూర్తి, శ్రీనివాస్, శివ గణేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..

# గ్రంథాలయం ఏర్పాటు అభినందనీయం



**కోదాడ /మునగాల జనవరి 11 (నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతంలో గ్రంథాలయం ఏర్పాటు అభినందనీయం జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైవిరెడ్డి విజ్ఞానకేంద్రాన్ని (గ్రంథాలయం) శనివారం ప్రారంభించారు. అనంతరం వై వి రెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వంగవీటి రామారావు మాట్లాడుతూ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేసి యువతకు, మేధావులకు జ్ఞానాన్ని అందించడం పట్ల ఫౌండేషన్ చైర్మన్ నాగిరెడ్డిని కొనియాడారు.ప్రభుత్వం నుంచి తన వంతుగా సహకారం అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమానికి పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారు యస్ యస్ రావు అధ్యక్షత వహించారు. అనంతరం గ్రామంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగం సాధించిన10 మంది అభ్యర్థులను పందిరి ఫౌండేషన్ తరపున ముఖ్య అతిథులు శాలువాతో సన్మానించి బొకే మరియు మెమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో టి పి సి సి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణ రెడ్డి,మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి,కోదాడ మువిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర రావు,పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి,సెక్రటరీ ఇమ్మడి సతీష్ బాబు,ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటేశ్వర రావు,సీనియర్ జర్నలిస్టు హరి కిషన్,గ్రామ పెద్దలు సత్య నారాయణ రెడ్డి,ఇంద్రశేఖర్ రెడ్డి, ఆర్.ప్రభాకర్ రెడ్డి,రామకృష్ణ, నాగేశ్వర రావు,శ్రీ పాల్ రెడ్డి,అప్పిరెడ్డి పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# క్రీడల్లో నైపుణ్యత సాధించాలి



**చౌటుప్పల్,జనవరి9 (నినాదం న్యూస్):** క్రీడల్లో నైపుణ్యత సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం నేలపట్లలో ఎన్ఎస్ఐ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, స్నేహభావం ఏర్పడుతుందని అన్నారు.ఈసందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మల్లయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచ కొండ భార్గవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పాలమాకుల నరసింహ, నాయకులు పా లమకుల యాదయ్య, మండల నాయకులు పెద్దగోని రమేష్ గౌడ్, మాధగోని శేఖర్ గౌడ్, కోడెం రాములు, సప్పిడి సంజీవరెడ్డి, గంగాపురం నాగేష్, పాలమాకులనర్సింగ్,గుండు దేవేందర్,గుండు రాజు, పబ్బు శివ, పబ్బతి పాల్గొన్నారు.
వెంకటేశం, చౌట లింగస్వామి, నాగరాజు, తదితరులు

## పల్లె బాట పట్టిన నగరవాసులు

## వాహనాలతో కిక్కిరిసిన జాతీయ రహదారి



**చౌటుప్పల్,జనవరి 9 (నినాదం న్యూస్):** సంక్రాంతి సంబరాలకు నగరవాసులు సొంతూర్లకు బాటపట్టారు. వరుస సెలవులు రావడంతో విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై గత రాత్రి నుండి వాహనాల రద్దీ కొనసాగుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లా పంతంగి టోల్ ప్లాజాల వాహనాల రద్దీ భారీగా కొనసాగుతున్నది. వాహనాల రద్దీని నియంత్రించడానికి టోల్ ప్లాజా సిబ్బంది ,పోలీసులు ట్రాఫిక్ జామ్ కాకుండా నియంత్రణ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. పంతంగి టోల్ ప్లాజా లో వాహనాల రద్దీ దృశ్య 10 టోల్ బూతులను విజయవాడ వైపు తెరిచారు. మామూలు రోజులలో 35,000 నుండి 45000 వాహనాలు వెళ్తాయని సంక్రాంతి పండుగ సందర్భంగా మాత్రం నిన్న ఒక్కరోజే యాభై ఐదు వేల వాహనాలు వెళ్లినట్లు ఇక్కడ అధికారులు తెలుపుతున్నారు. జాతీయ రహదారిపై వాహనాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని దానికి తగ్గట్టుగానే ఇక్కడ వాహనదారులకు ఇబ్బందులు కలవకుండా పోలీసులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నాలుగు సెకండ్లలో ఒక వాహనం చొప్పున టోల్ ప్లాజా నుండి వెళ్తుంది,నిమిషానికి 330 వాహనాలు విజయవాడ వైపు వెళ్తున్నట్లు సమాచారం.

## ట్రినిటి విద్యాసంస్థలలో సంక్రాంతి సంబరాలు



**చౌటుప్పల్,జనవరి9 (నినాదం న్యూస్):** సంక్రాంతి సంబరాలలో భాగంగా ట్రినిటి విద్యాసంస్థలలో విద్యార్థులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు అందమైన ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటుకున్నారు. ముగ్గుల ప్రాముఖ్యత, భోగి మంటలు సంక్రాంతి ప్రాధాన్యతను పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జని మంజుల విద్యార్థులకు వివరించారు. బహుమతులు పొందిన విజేతలకు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య ,కాసర్ల మంజుల ,కామిశెట్టి శైలజ విద్యాసంస్థల చైర్మన్ కేవీబి కృష్ణారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెద్దలింగాపూర్‌లో ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభం



**కరీంనగర్, జనవరి 11(నినాదం న్యూస్ ):** ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి శనివారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలిసి మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభిచారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ,ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. రాఘవరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊట్కూరి వెంకటరమణ రెడ్డి, పసుల వెంకటి , అనంత గిరి వినయ్, రాజేందర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి తో పాటు పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.